విద్యకు ప్రాధాన్యమిచ్చినవాడు.. వైష్ణవాన్ని పోషించినవాడు

తెలంగాణ చరిత్రలో కాకతీయుల యుగం స్వర్ణయుగం వంటిది. శాతవాహనుల తర్వాత ఆంధ్రదేశాన్ని ఏకం చేసి పాలించారు. మొదట రాష్ట్రకూటులకు సామంతులుగా, ఆ తర్వాత పశ్చిమ చాళుక్యుల సామంతులుగా ఉండి రుద్రదేవుని కాలంలో స్వతంత్రులైన కాకతీయుల చరిత్ర సంక్షిప్తంగా..

స్వతంత్ర కాకతీయులు (12-14 శతాబ్దం)

1. మొదటి రుద్రదేవుడు (1158-1195)

- ఇతడికి విద్యా వినయ భూషణుడు, విద్యా భూషణుడు, కవి గజకేసరి, కవి భాషా పోషకుడు అని బిరుదులున్నాయి. ఇతన్ని 1వ ప్రతాపరుద్రుడు (లేదా) కాకతీయ రుద్రుడు అని కూడా పిలుస్తారు. స్వతంత్ర కాకతీయ రాజ్య స్థాపకుడు 1162లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. కందుకూరిని పాలిస్తున్న చోళ రాజైన చోడ భీముడిని ఓడించి అతని కుమార్తెపైనా ఉదయ చోళుడితో సంధి చేసుకొని ఉదయచోళుడి కూతురు పద్మావతిని వివాహం చేసుకున్నాడు. కళ్యాణి చాళుక్యుల్లో చివరి రాజైన 3వ తైలంబును ఓడించి తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమలను కలిపి స్వతంత్ర రాజ్యాలను స్థాపించాడు. కర్ణాటక రాజైన కలచూరి బిజ్జలుడిని ఓడించాడు. హనుమకొండ, గణపవర శాసనాలు వేయించాడు.

నీతి శాస్త్రం - పరావస్తు చిన్నయసూరి

- ఇతనికి 'సూరి' అనే బిరుదు ఉంది. ఇంటి పేరు పరావస్తు. బాలభారతం, మిత్రలాభం, మిత్రభేదం అనే రచనలు చేశారు.
- రుద్రదేవుడు 1162లో హనుమకొండలో వేయిస్తంభాల ఆలయాన్ని (రుద్రేశ్వరాలయం) కట్టించాడు. ఈ ఆలయంలో శివుడు, విష్ణువు, అదిత్యుడు/సూర్యుడు ఉంటారు.
- పల్నాటి యుద్ధం (లేదా) ఆంధ్ర కురుక్షేత్రం (లేదా) కారంపూడి యుద్ధం 1182
- నలగామరాజు కూటమి: 1. నాగమ్మ, 2. మొదటి రుద్రదేవుడు, 3. వీర బల్లాలుడు, 4. కోటరాజు
- మలిదేవరాజు కూటమి: 1. బ్రహ్మనాయుడు, 2. బాల చంద్రుడు, 3. వొజ్జనాయుడు, 4. బిజ్జలుడు

యుద్ధ ఫలితం: శైవ మతానికి చెందిన నలగామరాజు విజయం సాధించాడు.

- **బ్రహ్మనాయుడు:** ఇతడు వైష్ణవ మతాన్ని పోషించాడు. బాలచంద్రుడితో కలిసి అన్ని మతాలు కలిసి ఒకే ప్రాంతంలో అన్నం భుజించే విధానం, 'చాపకింద కూడు' విధానం ప్రవేశపెట్టాడు. కన్నమదాసు అనే దళితుడిని దత్తత తీసుకున్నాడు. దళితులకు దేవాలయాల్లోకి ప్రవేశం కల్పించాడు. మాచర్ల ప్రాంతంలో చెన్నకేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయంలోకి మొదట దళితులకు ప్రవేశం కల్పించాడు.
- మొదటి రుద్రదేవుడు రుద్ర సముద్రం అనే తటాకాన్ని తవ్వించాడు. ఇతడు
- ఓరుగల్లును పాక్షికంగా నిర్మించి తన రాజధానిని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చాడు. 1195లో వేసిన 'బెక్కల శాసనం ఇతడి గురించి తెలుపుతుంది. విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాడని, విద్యావంతులకు కల్పతరువు అని 'విద్యానాథ' కవి తన గ్రంథం ప్రతాపరుద్ర యశోభూషణంలో తెలిపాడు. ఇతని సేనాని గంగాదరుడు. హనుమకొండలో ప్రసన్న కేశవాలయం కట్టించాడు. మొదటి రుద్రదేవుడికి సంతానం లేదు. అందువల్ల తన సోదరుడి కుమారుడైన గణపతి దేవుడిని దత్తత తీసుకున్నాడు.
- క్రీ.శ. 1195 సంవత్సరంలో రుద్రదేవుడు, గణపతి దేవుడు ఇద్దరు కలిసి అప్పటి యాదవ రాజైన జైతుకిపై యుద్ధం చేశారు. రుద్రదేవుడు ఓడి మరణించాడు. గణపతిదేవుడు బంధీ చేయబడ్డాడు.

మహాదేవుడు (1195-99)

- ఇతడు రుద్రదేవుడి తమ్ముడు. గణపతి దేవుడు యాదవుల దగ్గర బంధీగా ఉండటం వల్ల మహాదేవుడు అధికారంలోకి వచ్చాడు. కుమారుడు గణపతిదేవుడు, కుమార్తెలు మహిళాంబ, కుందాంబ ఉన్నారు. వీరిద్దరిని నతవాడ రాజైన రుద్రరాజుకు ఇచ్చి వివాహం చేశాడు. మహాదేవుడు 1199లో యాదవ రాజులపై దాడి చేయగా జైతుకిని ఓడించి చంపాడు.

రేచర్ల రుద్రుడు: చేవ్రోలు శాసనం వేయించాడు. కాకతీయ రాజ్య భారతీయ, కాకతీయ వంశ పునర్ప్రతిష్ఠాపన చార్య అనే బిరుదులున్నాయి. ఈ రెండు బిరుదులను గణపతిదేవుడు ఇచ్చాడు. ఇతడు గణపతిదేవుడి పేరు మీద పాలన సాగించాడు. గణపతిదేవుడు బందీగా ఉన్నప్పుడు కాకతీయ రాజ్యాన్ని రక్షించాడు. ఇతడు యాదవ రాజైన సింగమ భూపాలుడిని ఒప్పించి గణపతి దేవున్ని విడుదల చేయించడానికి ఎంతో కృషి చేశాడు. రేచర్ల రుద్రుడు సింగమ భూపాలుడికి తెలుగలరాయ స్థాపన అనే బిరుదును ఇచ్చాడు.

గణపతిదేవుడు (1199-1262)

- ఇతడికి ఆంధ్రీశ్వరుడు, క్రీడావినోద, మహామండలేశ, సకల దేశ ప్రతిస్థాపనా చార్య, పృథ్వీశ్వర అనే బిరుదులున్నాయి. కాకతీయ రాజుల్లో గొప్పవాడు. 63 సంవత్సరాలు పాలించాడు. ఏకాత్రనాథుడు రాసిన ప్రతాపరుద్ర చరిత్ర గ్రంథం ప్రకారం జైతూకి కుమార్తె అయిన సోమలదేవిని వివాహం చేసుకొని విముక్తి పొందాడు.
- దివిసీమ ప్రాంతాన్ని పాలిస్తున్న అయ్య వంశానికి చెందిన అయ్యపిన్న చోళుడిని ఓడించి నారాంబ, పేరాంబలను వివాహం చేసుకున్నాడు. వీరి సోదరుడు జయాపసేనాను అశ్వసేనానిగా నియమించుకున్నాడు. దివిసీమ ప్రాంతాన్ని ఆక్రమించడంలో గణపతి దేవుడికి మలయాళ బండసేనాని సహకరించాడు. కోస్తా ప్రాంతాన్ని పాలిస్తున్న వెలమనాటి పాలకుడైన పృథ్వీశ్వరుడిని ఓడించాడు. ధరణి కోటను పాలిస్తున్న కోటరాజును ఓడించి అతని కుమారుడైన బేతరాజుకు గనపాంబను ఇచ్చి వివాహం చేశాడు.
- పశ్చిమ చాళుక్యుల రాజ్యాన్ని పాలిస్తున్న నిడదవోలు రాజైన చాళుక్య భీమున్ని ఓడించి తన కూతురు రుద్రమదేవిని చాళుక్య వీరభద్రుడికి (భీముని కుమారుడు) ఇచ్చి వివాహం జరిపించాడు.

గణపతి దేవుడు నెల్లూరు పాలనలో జోక్యం

- నెల్లూరు రాజు మొదటి మనుమసిద్ధి మరణించాడు. మనుమసిద్ధి కుమారుడు తిక్కసిద్ధి రాజు రాకుండా పాండ్యులు ఎదిరించారు. దీంతో తిక్కసిద్ధి గణపతి దేవున్ని ఆశ్రయించి రాజు అయ్యాడు. అందుకు ప్రతిఫలంగా తిక్కసిద్ధి గణపతి దేవుడికి పాకనాడు గ్రామాన్ని ఇచ్చాడు. తిక్కసిద్ధి మరణించగా 2వ మనుమసిద్ధి రాజు కాకుండా విజయగోపాలుడు అడ్డగించాడు. 2వ మనుమసిద్ధి ఆస్థాన కవి తిక్కన్న. అప్పుడు తిక్కన్న గణపతి దేవున్ని సాయం కోసం ఆశ్రయించగా సామంత బోజుడు అనే సేనానిని పంపించాడు. సామంత భోజుడు నెల్లూరు యుద్ధంలో విజయగోపాలుడ్ని ఓడించి చంపాడు. దీంతో 2వ మనుమసిద్ధి రాజు అయ్యాడు. ఇతడు గణపతి దేవుడికి మోటుపల్లి అగ్రహారాన్ని ఇచ్చాడు. మోటుపల్లి రేవు పట్టణాన్ని రక్షించటానికి, మోటుపల్లి శాసనాన్ని అమలు చేయటానికి సిద్ధయ్య దేవుడు అనే అధికారిని నియమించాడు.

గణపతి దేవుడి నిర్మాణాలు

- ఓరుగల్లు కోట నిర్మాణాన్ని ప్రారంభించగా రుద్రమదేవి పూర్తి చేయించింది. రుద్రదేవుడు ప్రారంభించిన ఓరుగల్లు నిర్మాణాన్ని పూర్తి చేసి ఓరుగల్లును తన శాశ్వత రాజధానిగా మార్చుకున్నాడు. స్వయంభు దేవాలయాన్ని నిర్మించాడు. ఇతడు కరీంనగర్‌లో మంతాల ప్రాంతంలో గోదావరి నది తీరాన గౌతమేశ్వర ఆలయం కట్టించాడు.

రుద్రమదేవి (1262-1289)

- ఆంధ్రదేశంలో రాజ్యాధికారం చేపట్టిన తొలి మహిళ. రుద్రమహారాజు, రాయగజకేసరి అనే బిరుదులున్నాయి.
- బీదరకోట, మల్కాపుర, చందుపట్ల శాసనాలు వేయించారు.
- ఈమె గురువు విశ్వేశ్వర శంభుడు. ఇతడికి మందడ గ్రామాన్ని రుద్రమదేవి దానం చేసింది.
- కాయస్థ అంబదేవుని చేతిలో రుద్రమదేవి హతమార్చబడినట్లు చందుపట్ల శాసనం ద్వారా తెలుస్తున్నది.
- ఈమె కాలంలో ఇటలీ యాత్రికుడు మార్కోపోలో కాకతీయ రాజ్యం దర్శించాడు.

రెండో ప్రతాపరుద్రుడు

- గణపతి దేవుడు ప్రారంభించిన 'నాయంకర వ్యవస్థ'ను పటిష్టం చేశాడు.
- ఇతని కాలంలో 'మాచల్దేవి' అనే కళాకారిణి ఉండేది. ఆంధ్రదేశంలో ఇతని కాలంలో ముస్లింల దండయాత్ర అధికమైంది.
- ముసింల దండయాత్ర గురించి రెడ్డిరాణి అనితల్లి పేర్కొన్న శాసనం కలువచేరు శాసనం.
- 1323లో గియాజుద్దీన్ తుగ్లక్ కాలంలో అతని కుమారుడు మహ్మద్‌బిన్ తుగ్లక్ రెండో ప్రతాపరుద్రుడిని ఓడించాడు. అనంతరం ఢిల్లీకి తీసుకెళ్లే సమయంలో మార్గమధ్యంలో నర్మదా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రోలయనాయకుని 'విలస శాసనం' ద్వారా తెలుస్తున్నది.

గోల్కొండ కుతుబ్‌షాహీలు

- కుతుబ్‌షాహీలు హందం వంశానికి చెందిన వారు. ఈ వంశంలో కరాకునేలు అనే తురుష్క తెగకు చెందినవారు. పర్షియ భాషలో కరాకునేలు అంటే నల్లగొర్రె అని అర్థం.
- 1347లో బహమని సామ్రాజ్యం తర్వాత కాలంలో ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలుగా విడిపోయింది. అందులో గోల్కొండ సామ్రాజ్యం ఒకటి.
- క్రీ శ 1518లో కులీ కుతుబ్ షా కుతుబ్‌షాహీ రాజ్యాన్ని గోల్కొండ వద్ద స్థాపించాడు. వీరు షియా ముస్లింలు.

రాజకీయ చరిత్ర

సుల్తాన్ కులీ కుతుబ్ షా (1518--43)

- గోల్కొండ కోట నిర్మించి దాని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి మహ్మద్‌నగర్ అని పేరు పెట్టాడు.
- మంగళవరం, మహ్మద్‌నగర్ గోల్కొండకు ఇతర పేర్లు.
- గోల్కొండ రాజ్యంపై శ్రీకృష్ణ దేవరాయలు దాడి చేసి సుల్తాన్ కులీకుతుబ్ షాను ఓడించాడు.
- బిరుదులు: కుతుబ్ ఉల్ ముల్క్ ఖవాస ఖాన్, బడేమాలిక్.
- గోల్కొండ కోట చుట్టూ ప్రహరీ, జామా మసీదు, ఉద్యానవనాలు నిర్మించాడు.
- బాబర్, హుమాయున్, శ్రీకృష్ణదేవరాయల సమకాలికుడు.

జంషీద్ కులీ కుతుబ్ షా (1543-50)

- పెరిష్టా ప్రకారం ఇతను చిన్న చిన్న నేరాలకు శిక్షలు విధించేవాడు.
- రాజయక్ష్మ అనే వ్యాధితో మరణించాడు.
- ఇతని భార్య బిల్కిస్ జమాన్ అయిన మైనర్ కుమారుడు అయిన సుభాన్‌ను పాలకుడిగా ప్రకటించింది.
- జంషీద్ కూచిపూడి గ్రామాన్ని భాగవతులకు అంకితం ఇచ్చాడు.

ఇబ్రహీం కుతుబ్ షా (1550-80)

- విజయనగర రాజు అళియ రామరాయలు ఆశ్రయం పొంది ఏడు సంవత్సరాలు విజయనగర సామ్రాజ్యంలో ఉన్నాడు.
- తెలుగు భాషను ఆదరించాడు.
- తెలుగు కవులను ఆదరించి మల్కీభరాముడు అనే బిరుదు పొందాడు.
- ఇబ్రహీం కుతుబ్ షా కాలంలో దక్కని ఉర్దూ అనే మాండలిక ఉర్దూ భాష ప్రారంభమైంది.
- ఇబ్రహీం కుతుబ్‌షా కవితా గోష్ఠులు జరిపే ప్రదేశం- ఆషిఖానా
- ఇతడు తనకు ఆశ్రయమిచ్చిన విజయనగరరాజు అళియరామరాయలని బహమనీ రాజ్యాలతో కుమ్మక్కై రాక్షస తంగడి యుద్ధం (1565)లో వధించాడు.
- ఇబ్రహీం కుతుబ్ షా భార్య పేరు- భగీరథీ దేవి
- భగీరథి దేవి పేరు మీద గోల్కొండ ప్రాంతానికి 'భాగీరథి నగరం' అని పేరు పెట్టాడు.

ఇతని నిర్మాణాలు

- హుస్సేన్‌సాగర్
- ఇబ్రహీంపట్నం చెరువు
- మూసీనదిపై పురానాపూల్ వంతెన
- పూల్‌బాగ్ (ఉద్యాన వనం)
- గోల్కొండ కోట ప్రాకారం

మహ్మద్ కులీకుతుబ్ షా (1580-1612)

- కుతుబ్‌షాహీలలో అతి గొప్పవాడు.
- 1593-94 ప్లేగు వ్యాధిని నిర్మూలించినందుకు చిహ్నంగా చార్‌మినార్‌ను నిర్మించాడు.
- మొఘల్ చక్రవర్తి అక్బర్ ఇతని ఆస్థానానికి పంపిన రాయబారి- మసూద్‌బేగ్
- ఇతడు తన ప్రియురాలు 'భాగ్‌మతి' పేరున హైదరాబాద్ నగరాన్ని నిర్మించి దాన్ని భాగ్యనగరం, భాగ్యనగరంగా మార్చాడు.
- ఇతని కలం పేరు- మానీ
- ఇతని కవిత్వాలు 'కులీయత్‌కులీ' పుస్తకంలో సేకరించబడ్డాయి.
- 1611లో బ్రిటిష్ వారికి మచిలీపట్నంలో వ్యాపారానికి అనుమతి ఇచ్చాడు.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

మిధానిలో..

మిశ్ర ధాతు నిగం లిమిటెడ్ (మిధాని)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 43
- **పోస్టులు:** అసిస్టెంట్
- **విభాగాలు:** ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, మెటలర్జీ, మెకానికల్, క్యాడ్ ఆపరేటర్
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** ఏప్రిల్ 24-28, మే 5-7 మధ్య జరుగుతాయి
- **నోట్:** ఆయా ట్రేడులకు వేర్వేరు తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. తేదీలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://midhani-india.in

రామన్ రీసెర్చ్‌లో..

బెంగళూరులోని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** ఇంజినీర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, అసిస్టెంట్, అసిస్టెంట్ క్యాంటీన్ మేనేజర్
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, ఫోటానిక్స్, సివిల్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మే 14
- **వెబ్‌సైట్:** https://www.rri.res.in

జర్నలిజం కోర్సులు...

హైదరాబాద్‌లోని ఏపీ కాలేజీ ఆఫ్ జర్నలిజంలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం, సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ జర్నలిజం
- **అర్హతలు:** పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులకు ఏదైనా డిగ్రీ, సర్టిఫికెట్ కోర్సుకు పదోతరగతి ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 28
- **వెబ్‌సైట్:** www.apcj.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : కరెంట్ అఫైర్స్, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఐరాస విశ్వమానవ హక్కుల ప్రకటనను ఎప్పుడు జారీ చేసింది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
జాగ్రఫీ

ఏప్రిల్ 14 తరువాయి

29. దాద్రానగర్ హవేలీ, డామన్‌డయ్యాను ఒకే కేంద్రపాలిత ప్రాంతంగా విలీనం చేస్తూ పార్లమెంట్ రూపొందించిన చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2019, అక్టోబర్ 26
2) 2020, జనవరి 26
3) 2020, ఏప్రిల్ 14
4) 2020, అక్టోబర్ 30

30. కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కల్పించారు?
1) 68వ రాజ్యాంగ సవరణ చట్టం 1991
2) 69వ రాజ్యాంగ సవరణ చట్టం 1991
3) 75వ రాజ్యాంగ సవరణ చట్టం 1994
4) 76వ రాజ్యాంగ సవరణ చట్టం 1994

31. భారత రాజ్యాంగంలో పౌరసత్వం గురించి వివరణ ఎక్కడ ఉంది?
1) 2వ భాగం - ఆర్టికల్ 4 నుంచి 10
2) 2వ భాగం - ఆర్టికల్ 5 నుంచి 11
3) 2వ భాగం - ఆర్టికల్ 5 నుంచి 12
4) 2వ భాగం - ఆర్టికల్ 4 నుంచి 11

32. పౌరసత్వానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.
ఎ. పౌరసత్వం అనే భావన మొదటగా గ్రీకు నగర రాజ్యాల్లో ఆవిర్భవించింది
బి. పౌరసత్వం అనేది ఒక దశ పౌరునికి ఉన్న చట్టబద్ధమైన గుర్తింపు
సి. ఒక దేశంలో ఉన్న ప్రజలను పౌరులు, విదేశీయులుగా చెప్పవచ్చు
డి. విదేశీయులకు రాజకీయ హక్కులు లభిస్తాయి
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

33. రాజ్యాంగంలోని ఆర్టికల్ 5లో పేర్కొన్న అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. 1950, జనవరి 26లోపు భారతదేశంలో జన్మించినవారందరకూ భారతీయ పౌరసత్వం పొందేందుకు అర్హులు
బి. 1950, జనవరి 26లోపు ఒక వ్యక్తి విదేశాల్లో జన్మించినా అతని తల్లిదండ్రుల్లో ఎవరైనా అప్పటికే భారతీయ పౌరులుగా ఉంటే విదేశాల్లో జన్మించిన ఆ వ్యక్తి కూడా భారతీయ పౌరసత్వం పొందేందుకు అర్హులు

సి. 1950, జనవరి 26లోపు ఎవరైనా విదేశీయుడు భారతదేశంలో 5 సంవత్సరాలు శాశ్వత స్థిర నివాసం కలిగి ఉంటే అతను భారతీయ పౌరసత్వం పొందేందుకు అర్హులు
డి. 1947, జూలై 19లోపు పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చినవారు భారతీయ పౌరసత్వం పొందేందుకు అర్హులు
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

34. రాజ్యాంగంలోని ఆర్టికల్ 6 ప్రకారం దేశ విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి ఇండియాకు ఎప్పటిలోగా వలస వచ్చిన వారు భారతీయ కమిషనరేట్‌లో పేరు నమోదు చేసుకుంటే భారతీయ పౌరసత్వం లభిస్తుంది?
1) 1948, జూలై 19
2) 1947, జూలై 29
3) 1948, జూన్ 3
4) 1948, ఏప్రిల్ 18

35. రాజ్యాంగంలోని ఆర్టికల్ 7కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
1) దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌కు వలసవెళ్లి, అక్కడ ఇమడలేక 1948, జూలై 19లోపు భారత్‌కు తిరిగి వచ్చిన వారి పౌరసత్వం
2) ఇండియా నుంచి పాకిస్థాన్‌కు వలస వెళ్లి అక్కడ స్థిరపడిన వారి పౌరసత్వం
3) 1, 2
4) దేశ విభజన అనంతరం ఇండియాలోనే ఉన్న భారతీయ పౌరుల పౌరసత్వం

36. భారత పౌరులు ఎవరైనా విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తే వారు సహజంగానే భారతీయ పౌరసత్వాన్ని కోల్పోతారు అని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?
1) ఆర్టికల్ 7 2) ఆర్టికల్ 8
3) ఆర్టికల్ 9 4) ఆర్టికల్ 10

37. భారతీయ పౌరసత్వం శాశ్వతత్వాన్ని కలిగి ఉంటుందని, భారతీయుడు ఎప్పటికీ భారతీయుడుగానే కొనసాగుతారని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?
1) ఆర్టికల్ 5 2) ఆర్టికల్ 7
3) ఆర్టికల్ 8 4) ఆర్టికల్ 10

38. రాజ్యాంగంలోని ఆర్టికల్ 11 ప్రకారం దేశంలో పౌరసత్వానికి సంబంధించి చట్టాలను రూపొందించే అధికారం ఎవరికి ఉంది?
1) పార్లమెంటు
2) పార్లమెంటు, శాసనసభ్యులు
3) జాతీయాభివృద్ధి మండలి
4) అంతర్రాష్ట్ర మండలి

39. పౌరసత్వ అంశానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. 1955లో భారత పౌరసత్వ చట్టం రూపొందించారు
బి. దేశంలో 5 రకాల షరతుల ద్వారా పౌరసత్వాన్ని పొందవచ్చు
సి. జస్సోలి అంటే రక్త సంబంధం ద్వారా పౌరసత్వం పొందడం
డి. దేశంలో 3 రకాల పద్ధతుల ద్వారా పౌరసత్వాన్ని కోల్పోతారు
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

40. పౌరసత్వ సవరణ చట్టం 2019 ప్రకారం ఏ తేదీని కటాఫ్ తేదీగా నిర్దేశించారు?
1) 2014, అక్టోబర్ 31
2) 2014, నవంబర్ 21
3) 2014, నవంబర్ 31
4) 2014, డిసెంబర్ 31

41. పౌరసత్వ సవరణ చట్టం 2019లో పేర్కొన్న మతాల జాబితాలో లేని దాన్ని గుర్తించండి.
1) హిందూ, సిక్కు
2) జైన, బౌద్ధ
3) ఇస్లాం, జొరాస్టర్
4) పార్సీ, క్రైస్తవం

42. భారత పౌరసత్వం చట్టం 1955 ప్రకారం పౌరసత్వాన్ని పొందే మార్గాల్లో లేని దేన్ని గుర్తించండి.
1) జన్మతహా, వారసత్వ రీత్యా
2) నమోదు ద్వారా, సహజీకృతం ద్వారా
3) నగదు చెల్లింపు ద్వారా
4) భారత భూభాగంలో శాశ్వతంగా కలిసిన విదేశీ భూభాగ ప్రజలు

43. వోసీఐ, పీఐవో కార్డులు కలిగిన వారందరిని కలిపి 2015 నుంచి ఏ కార్డు హోల్డర్స్‌గా మార్చారు?
1) వోసీఐ (ఓవర్‌సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా)
2) పీఐవో (పర్సన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్)
3) ఎన్ఆర్ఐ (నాన్ రెసిడెంట్ ఇండియన్)
4) ఐపీఐ (ఇండియన్ పెర్సన్స్ ఆఫ్ ఇంటిగ్రిటీ)

44. ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.
ఎ. ఇంగ్లండ్ రాజు జాన్ ఎడ్వర్డ్-1 తొలిసారి తనదేశ ప్రజలకు ప్రాథమిక హక్కులను ప్రసాదించారు
బి. 1215లో ఇంగ్లండ్‌లో వెలువడిన హక్కుల మాగ్నాకార్టాగా పేర్కొంటారు
సి. ప్రాథమిక హక్కులను ఫ్రెంచ్ రాజ్యాంగంలో బిల్ ఆఫ్ రైట్స్‌గా పేర్కొన్నారు
డి. మానవులు సంపూర్ణంగా అభివృద్ధి చెందడానికి కావాల్సిన కనీస హక్కులను ప్రాథమిక హక్కులు అంటారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

45. ఐక్యరాజ్యసమితి విశ్వమానవ హక్కుల ప్రకటనను ఎప్పుడు జారీ చేసింది?
1) 1948, డిసెంబర్ 10
2) 1948, డిసెంబర్ 16
3) 1948, డిసెంబర్ 23
4) 1948, డిసెంబర్ 31

46. సమాజం కోరుకొనే, రాజ్యం గుర్తించిన అంశాలే హక్కులు అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) హెచ్ జే లాస్కి 2) గార్నర్
3) జీన్‌బోడిన్
4) థామస్ హాబ్స్

47. దేశంలో ప్రాథమిక హక్కుల భావనకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. బాలగంగాధర తిలక్ స్వరాజ్ అనే బిల్లు ద్వారా భారతీయులకు వాక్ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలని ఆంగ్లేయులను డిమాండ్ చేశారు
బి. స్వరాజ్ అనే బిల్లును 1895లో బాలగంగాధర్ తిలక్ ప్రతిపాదించారు
సి. మహాత్మాగాంధీ యంగ్ ఇండియా పత్రికలో భారతీయుల హక్కుల గురించి పేర్కొన్నారు
డి. జవహర్‌లాల్ నెహ్రూ 1931లో కామన్‌వెల్త్ అనే ప్రక్రియలో భారతీయుల హక్కుల గురించి వివరించారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

48. భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కులు పునాది రాళ్లు అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) లాలా లజపతి రాయ్
3) నానీ ఫాల్కీ వాలా
4) బిపిన్ చంద్రపాల్

49. 1931లో కరాచిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ప్రాథమిక హక్కులు, ఆర్థిక విధానం పై తీర్మానాన్ని ఎవరు రూపొందించారు?
1) సర్దార్ వల్లభాయ్ పటేల్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) బిపిన్ చంద్రపాల్
4) అనీ బిసెంట్

50. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.

ఎ. ప్రాథమిక హక్కుల ఉపసంఘం	1. సర్ తేజ్‌బహదూర్ సప్రూ
బి. ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం	2. సర్దార్ వల్లభాయ్ పటేల్
సి. ప్రాథమిక హక్కుల సలహా సంఘం	3. జేబీ కృపలాని

1) ఎ-2, బి-3, సి-1 2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-3, బి-2, సి-1 4) ఎ-1, బి-2, సి-3

51. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.

ఎ. ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం	1. 1947, జనవరి 24
బి. ప్రాథమిక హక్కుల ఉపసంఘం	2. 1947, ఫిబ్రవరి 12
సి. ప్రాథమిక హక్కుల సలహా సంఘం	3. 1944-1945

1) ఎ-3, బి-2, సి-1 2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-1, బి-2, సి-3 4) ఎ-2, బి-3, సి-1

52. ప్రాథమిక హక్కులను రాజ్యాంగానికి ఆత్మ, అంతరంగం వంటివి అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) బీఆర్ అంబేద్కర్
3) మహాత్మాగాంధీ
4) సర్దార్ వల్లభాయ్ పటేల్

53. భారతీయ పౌరులతో పాటు, విదేశీయులకు కూడా దేశంలో లభించే ప్రాథమిక హక్కులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. ఆర్టికల్ 14, 20, 21లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
బి. ఆర్టికల్ 22, 23, 24లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
సి. ఆర్టికల్ 15, 16లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
డి. ఆర్టికల్ 25, 26, 27లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, డి 4) బి, సి, డి

54. కేవలం భారతీయులకు మాత్రమే లభించే ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఏ ఆర్టికల్స్‌లో పేర్కొన్నారు?
1) ఆర్టికల్స్ 15, 16, 19, 29, 30
2) ఆర్టికల్స్ 16, 19, 20, 21, 29
3) ఆర్టికల్స్ 20, 22, 23, 24, 25
4) ఆర్టికల్స్ 19, 25, 26, 27, 28

55. రాజ్యం నిర్వచనం గురించి రాజ్యాంగంలో ఎక్కడ వివరణ ఉంది?
1) ఆర్టికల్ 12 2) ఆర్టికల్ 13
3) ఆర్టికల్ 18 4) ఆర్టికల్ 22

56. రాజ్యం వివరణకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.
ఎ. రాజ్యం అంటే భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు
బి. రాజ్యం అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు
సి. భారత ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని స్థానిక లేదా ఇతర అధికార సంస్థలను రాజ్యంగా పేర్కొంటారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి

57. సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా రాజ్యం వివరణ స్పష్టంగా పేర్కొంది?
1) అజయ్‌హాసియా vs ఖలీద్ ముజీబ్ కేసు
2) డీపీ వాద్వా vs స్టేట్ ఆఫ్ బీహార్ కేసు
3) సజ్జన్ సింగ